క్లుప్తంగా

సుబాబుల్ కలప వేలం

అశ్వారావుపేటరూరల్: స్థానిక ప్రభుత్వ ఉద్యాన పరిశోధన కేంద్రానికి సంబంధించిన సుబాబుల్ కలపను బుధవారం అధికారులు వేలం నిర్వహించారు. ఈ వేలంలో పలువురు పోటీ పడగా, అశ్వారావుపేటకు చెందిన టి.సత్యనారాయణ అనే వ్యాపారి రూ.లక్షా 86 వేలకు దక్కించుకున్నారు. దాంతో ఉద్యాన పరిశోధన కేంద్రానికి ఆదాయం సమకురింది. ఈ వేలం పాటను సంగారెడ్డి ఉద్యాన పరిశోధన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్తలు డాక్టర్ వి.సుచిత్ర, డాక్టర్ హరికాంత్, స్థానిక హెడ్ శాస్త్రవేత్త డాక్టర్ విజయకృష్ణ పర్యవేక్షించారు.

మా సమస్యనూ మేనిఫెస్టోలో చేర్చండి

మణుగూరుటౌన్: సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల క్రమబద్ధీకరణ అంశాన్ని కాంగ్రెస్ మేనిఫెస్టోలో చేర్చాలని ఇఫ్టూ ఆధ్వర్యంలో బుధవారం పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నాజర్‌పాషా మాట్లాడుతూ.. సింగరేణి వ్యాప్తంగా 42 వేల మంది సింగరేణి కార్మికులతో వివిధ డిపార్ట్‌మెంట్లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు సుమారు 30వేల మందికి పైగా పనిచేస్తున్నారన్నారు. చాలీ చాలని వేతనాలతో ఇబ్బందులెదుర్కొంటున్న కార్మికులను గుర్తించి న్యాయం చేయాలని కోరారు. సొంత జాగ, లాభాల వాటా, విద్య, వైద్యం సోషల్ సెక్యూరిటీకి బీమా వర్తింపు తదితర అంశాలను మేనిఫెస్టోలో చేర్చే విధంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మంగీలాల్, వీర్రాజు, వెంకట నర్సయ్య, రామకృష్ణ, ఓబీ వర్కర్లు పాల్గొన్నారు.

అభివృద్ధికి హామీ ఇస్తేనే మద్దతు

భద్రాచలంటౌన్: భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి స్పష్టమైన హామీ ఇచ్చిన వారికే తమ మద్దతు ఇస్తామని భద్రాచలం నియోజకవర్గ ప్రజా సంఘాల జేఏసీ తీర్మానించింది. పట్టణంలోని హరిత హోటల్‌లో బుధవారం జరిగిన ప్రజా సంఘాల జేఏసీ నియోజకవర్గ సమావేశంలో అధ్యక్షుడు గడ్డం సుధాకర్ రావు పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి ఏపీలో ఉండగా 8 మండలాలతో పెద్ద నియోజకవర్గాన్ని పాలకులు వారి రాజకీయ లబ్ధి కొరకు విచ్ఛిన్నం చేశారని ఆరోపించారు. అప్పటి నుంచి భద్రాచలం నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని, రెండు సార్లు ఎన్నికలు జరగ్గా నాయకుల హామీలు తప్ప అభివృద్ధి జరగలేదన్నారు. జరగబోయే ఎన్నికల్లో నియోజకవర్గంతో పాటు దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి అభివృద్ధికి స్పష్టమైన హామీ ఇచ్చిన అభ్యర్థికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తామని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో కనకం శ్రీమన్నారాయణ, వెంకటేశ్వరరావు, రాజు, రాంప్రసాద్, కొమ్ము శ్రీనివాస్, పూనెం శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ గెలుపే లక్ష్యం

దమ్మపేట: అభ్యర్థి ఎవరైనా సరే వర్గాలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దిశెట్టి సత్యప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని గుత్తవారిగూడెం గ్రామంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మండల కాంగ్రెస్ పార్టీలో వర్గాలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ సమన్వయంతో కలసి పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు అలపాటి ప్రసాద్, రావు గంగాధరరావు, కోటగిరి సత్యంబాబు, పానుగంటి సత్యం, కొయ్యల అచ్యుతరావు, కెవి.సత్యనారాయణ, గుత్తా రాజా, చిన్నశెట్టి యుగంధర్, యర్రగొర్ల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మెచ్చాను కలిసిన యువజన నాయకులు

అశ్వారావుపేటరూరల్: బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు బుధవారం స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును దమ్మపేట మండలంలోని తాటి సుబ్బన్నగూడెంలోని ఆయన నివాసంలో కలిశారు. యువజన విభాగం మండల కోశాధికారిగా అశ్వారావుపేట మండలం నారంవారిగూడెం గ్రామానికి చెందిన కుందవరపు శ్రీనివాసరావును నియమించారు. దాంతో ఆయనతోపాటు యువజన నాయకులు ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞత తెలిపారు. పార్టీ సీనియర్ నాయకులు మందపాటి మోహన్‌రెడ్డి, యూఎస్ ప్రకాశ్‌రావు, కాసాని చంద్రమోహన్, సర్పంచ్ సాధు జోత్స్నబాయి, మోటూరి మోహన్, సత్యవరపు సంపూర్ణ, జుజ్జురి వెంకన్న పాల్గొన్నారు.

అధిష్టాన నిర్ణయమే శిరోధార్యం

ములకలపల్లి: తెలంగాణా రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ అంశంపై అధిష్టానం నిర్ణయమే శిరోధార్యమని ఆ పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ కట్రం స్వామి అన్నారు. మండల పరిధిలోని నర్సాపురం శివారుమ కోటెమ్మ ఆలయ సమీపంలో బుధవారం నిర్వహించిన టీడీపీ నియోజకవర్గస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ములకలపల్లి మండల అధ్యక్షుడు తేళ్ల చెన్నయ్యతోపాటు, పలు మండలాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు నేతల మేల్కొలుపు

- గెలుపు దిశగా సమావేశాలతో ప్రేరణ
- అనుసరించాల్సిన వ్యూహాలపై సూచనలు
- ప్రత్యర్థి లోపాలపై ఫోకస్



కరకగూడెం: సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పాయం



బూర్గంపాడు: సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

నెలరోజులు కష్టపడితే భవిష్యత్‌కు భరోసా

బూర్గంపాడు: భవిష్యత్ భరోసాకు బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు నెలరోజులు కష్టపడాలని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సూచించారు. లక్ష్మీపురంలోని జెడ్పీటీసీ క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో అందించిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలు, మేనిఫెస్టోను పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. విపక్షాలపై చేసే ఈ ఎన్నికల యుద్ధంలో పార్టీ శ్రేణులు వ్యూహాత్మకంగా వ్యవహరించాలని సూచించారు. పార్టీలో ఏమైనా అభిప్రాయ భేదాలుంటే ఎన్నికల అనంతరం చర్చించి పరిష్కరించుకుందామని, ప్రస్తుతం ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత, మార్కెట్‌కమిటీ చైర్మన్ పాడియం ముత్యాలమ్మ, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, రైతుబంధు సమితి మండల కన్వీనర్ బిజ్జం శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, పార్టీ అనుబంధ విభాగాల కార్యవర్గాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాలకుల వైఫల్యాలే ప్రచార అస్త్రాలు

కరకగూడెం: బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలే ప్రచార అస్త్రాలుగా ప్రతీ కార్యకర్త గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రచారం చేయాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ అధ్యక్షతన మండల స్థాయి జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పినపాకలో బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్ రాదని గతంలో లాగానే మళ్లీ వచ్చే ఎన్నికల్లో పినపాక నియోజకవర్గ గడ్డమీద ఎగిరే జెండా కాంగ్రెస్ పార్టీ జెండానేనని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు అక్రమంగా సంపాదించిన డబ్బుతో నాయకులను కొనుకుంటున్నారని ఆరోపించారు. దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందంటే కాంగ్రెస్ హయాంలో చేపట్టిన సంస్కరణలు అందుకు కారణమన్నారు. ఈ సందర్భంగా పలు పార్టీల నుంచి పలువురు కాంగ్రెస్లో చేరగా.. వారికి పాయం పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలోఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటబోయిన నాగేశ్వరరావు,సమత్ భట్టుపల్లి సర్పంచ్ పోలేబోయిన శ్రీవాణి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మీటింగుకొస్తే కండువా కప్పారు..



మాట్లాడుతున్న సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి

భద్రాచలంఅర్బన్: కుల సంఘం మీటింగుకు వచ్చిన సీపీఎం కార్యకర్తలకు బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలో చేరారని బీఆర్ఎస్ ప్రకటించుకుందని సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు ఇటువంటి చౌకబారు రాజకీయాలు చేయొద్దని హితవు పలికారు. బుధవారం సుభాష్ నగర్ కాలనీలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రజలను మభ్యపెడుతూ మరోసారి ప్రజలను మోసం చేయడానికి బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దీనిపై ఆయా పార్టీ కార్యకర్తలు స్పందిస్తూ.. కుల సంఘం మీటింగ్‌కు హాజరైన తమకు కండువాలు కప్పి పార్టీలో చేరినట్లు చెప్పారని, కడవరకు సీపీఎంతోనే కొనసాగుతామని సుభాష్ నగర్ కాలనీ శాఖ కార్యదర్శి, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు కుమారస్వామి, రఘునాథ్ సత్యనారాయణ, రజక సంఘం నాయకులు భాస్కర్లు తెలిపారు. సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, జోన్ కన్వీనర్ బి. కుసుమ, సభ్యులు కోమల తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

మణుగూరురూరల్: బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆధ్వర్యంలో బుధవారం సమితిసింగారం గ్రామపంచాయతీ వివేకానందనగర్‌కు చెందిన సుమారు 40 కుటుంబాల వారు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఆయన పార్టీ కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిదులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దమ్మపేట: మండలంలోని దమ్మపేట గ్రామానికి చెందిన యువకులు పర్సా లక్కీ, నాగేంద్రబాబు, పండూరి భాస్కర్, రాగం దుర్గప్రసాద్, మధుసాయి, గడ్డం బాబు తదితరులు, తాటిసుబ్బన్నగూడెంలోని నివాసంలో బుధవారం ఎమ్మెల్యే మెచ్చా ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు దారా యుగంధర్, దారా మల్లిఖార్జునరావు, యార్లగడ్డ బాబు, చిన్నశెట్టి సత్యనారాయణ, అబ్దుల్ జిన్నా తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: మండలంలోని జమ్మిగూడెం గ్రామ పంచాయతీకు చెందిన 50 కుటుంబాలు బుధవారం స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరాయి. వారందరికీ ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. నాయకులు మందపాటి మోహన్‌రెడ్డి, యూఎస్ ప్రకాశ్‌రావు, వెంకన్న, సంపూర్ణ, కాసాని చంద్రమోహన్, ఎం.మోహన్, డి.శ్రీను పాల్గొన్నారు.


కాంగ్రెస్‌లో..

మణుగూరుటౌన్: మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని గాంధీబొమ్మ సెంటర్‌లో బీఆర్ఎస్ నుంచి 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా వారికి పాయం వెంకటేశ్వర్లు, తుళ్లూరు బ్రహ్మయ్య పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రెండుసార్లు అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రజలకు చేసిన అభివృద్ధి శూన్యమేనన్నారు. మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, వైస్ ఎంపీపీ కేవిరావు, సామా శ్రీనివాసరెడ్డి, జగన్, కుర్రం రవి, శివ, బొగినేని వరలక్ష్మి పాల్గొన్నారు.

ఫ్యూజ్ బాక్స్‌కు రక్షణ ఏర్పాటు

సాక్షి ఎఫెక్ట్..

భద్రాచలంఅర్బన్: పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్ వద్ద ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్ నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన ఫ్యూజ్ బాక్స్‌కు రక్షణ లేకుండా ఉంది. ఇదే విషయంపై బుధవారం 'పొంచి ఉన్న ప్రమాదం'అనే కథనాన్ని సాక్షిలో ప్రచురితమైంది. స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు ప్రమాదకరంగా ఉన్న ఫ్యూజ్ బాక్స్‌కు రక్షణ ఏర్పాట్లు చేశారు. విద్యుత్ షాక్ కొట్టకుండా డోరును ఏర్పాటు చేసి దానిని మూసివేశారు.



ఫ్యూజ్ బాక్స్‌కు రక్షణ ఏర్పాటు చేసిన విద్యుత్‌శాఖ అధికారులు

ఇజ్రాయిల్ దాడులు ఆపాలి



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం అనుబంధ సంఘాల నాయకులు

భద్రాచలంఅర్బన్: పాలస్తీనాపై ఇజ్రాయిల్ దురహంకార దాడులను వెంటనే ఆపాలని, పాలస్తీనాను స్వతంత్ర్య దేశంగా గుర్తించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఐద్వా నాయకులు జ్యోతి అధ్యక్షతన జరిగిన సభలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.బ్రహ్మాచారి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం స్వామిలు మాట్లాడారు. ఇజ్రాయిల్ దాడులలో అనేక మంది పాలస్తీనా చిన్నారులు అనాథలుగా మిగిలిపోతున్నారని, ఆకలి కేకలతో అక్కడ ప్రజలు ప్రమాదకర పరిస్థితుల్లో బతుకుతున్నారని తెలిపారు. వారికి ప్రపంచ దేశాలు అండగా నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు భూక్యా రమేష్, పట్టణ కో కన్వీనర్ ఎం.రేణుక, పట్టణ నాయకులు బండారు శరత్ బాబు, వై.వెంకట రామారావు, పి.సంతోష్ కుమార్, లక్ష్మణ్, ఐద్వా జిల్లా నాయకులు యన్.లీలావతి, బి.కుసుమ, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కోరాడ శ్రీనివాస్, ఎస్ఎఫ్ఎస్ఐ జిల్లా నాయకులు సంద్ర భూపేంద్ర, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం పట్టణ కార్యదర్శి కుంజా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర అవతరణ వేడుక

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలో ఆంధ్ర రాష్ట్ర అవరతణ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రిడ్జి సెంటర్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ.. ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం ఆత్మ బలిదానం చేసిన త్యాగమూర్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. కార్యక్రమంలో వైష్ణవి సుబ్రహ్మణ్య, ఎస్‌కె.అజీమ్, పామరాజు తిరుమలరావు, సిద్ధార్థ, అజయ్, సుభాకర్, రామారావు, గోవర్ధన్, సాయి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యమత్యంతో సాగాలి

మణుగూరుటౌన్: కార్మికులు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.లక్ష్మీనారాయణ బుధవారం అన్నారు. సీపీఐ కార్యాలయంలో జరిగిన బార్ షాప్ వర్కర్స్ యూనియన్ పగడయ్య అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన అతిథిగా హాజరై మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమం కోసం ఆర్థిక నిధి సమకూర్చుకోవాలని అన్నారు. అసలైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు వర్తించేలా ఆందోళన చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్, అక్కి నర్సింహారావు, బోశెట్టి సతీష్, లక్ష్మణ్, సాంబ, నర్సింహారావు, ఉసికెల కొండయ్య, శీను, తిరుమలరావు, రమేశ్, కార్మికులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

అశ్వాపురం: మండల కేంద్రంలోని నిరుపేదలకు దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు మద్దెల అన్నపూర్ణ ఆధ్వర్యంలో బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువతులపై జరిగే అన్యాయాలపై ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోరాడుతామని వారికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని బాధిత మహిళలు తమ సమస్యలు మా దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మేరి, లలిత, లత, సమ్మక్క, అరుణ, కళావతి, రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

అశ్వాపురం: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామానికి ఎల్లబొయిన కోటేశ్వరరావుకు తన చిన్ననాటి మిత్రుడైన బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నియోజకవర్గ కోఆర్డినేటర్ నవీన్ బాబు వైద్య ఖర్చులకు బుధవారం రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కూనవరం సర్పంచ్ ఏనిక ప్రసాద్, వల్లభనేని రమణ, రాము, బ్రహ్మం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు వితరణ

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని ఏఎంసీ కాలనీకి చెందిన ఓ కుటుంబం అనారోగ్యంతో బాధపడుతుంటే దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వితరణను బుధవారం అందించారు. ఫౌండేషన్ సభ్యులు ఆ కుటుంబాన్ని పరామర్శించి నిత్యవసర వస్తువులతో పాటు మందులు కొనుగోలుకు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ జిల్లా ప్రెసిడెంట్ పూజాల లక్ష్మి, దివ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు నాయకులతో సమావేశం

మణుగూరుటౌన్: రాజకీయ పార్టీల సమావేశం గురువారం ఉదయం 10:30 గంటలకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఉంటుందని తహసీల్దార్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రాఘవరెడ్డి బుధవారం తెలిపారు. ఐటీడీఏ పీఓ ప్రతీక్ జైన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సమావేశానికి అన్ని పార్టీల ప్రతినిధులు హాజరవ్వాలని సూచించారు.

అవకాశమివ్వండి.. అభివృద్ధి చేస్తా..

చర్లరూరల్: వచ్చే ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గం నుంచి తనకు ఒక్క అవకాశం ఇస్తే.. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని బీజేపీ అభ్యర్థి కుంజా ధర్మా అన్నారు. బుధవారం స్థానిక బీజేపీ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2009లో భద్రాచలం నుంచి ఎమ్మెల్యేగా కుంజా సత్యవతి గెలిచిన తర్వాతనే భద్రాచలం అభివృద్ధి జరిగిందని ఆ తర్వాత అభివృద్ధి జరగలేదన్నారు. ఆంధ్రాలో కలిపిన ఆ ఐదు పంచాయతీలను తిరిగి తెలంగాణలో విలీనం చేస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. సమావేశంలో కర్నాటక ఎమ్మెల్సీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ ఎన్నికల ఇన్‌చార్జ్ వైయం.సతీష్, జిల్లా కన్వీనర్ నాళ్ళ సోమ సుందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి యర్రంరాజు బెహరా, నియోజరవర్గ కన్వీనర్ త్రినాథరావు, కోకన్వీనర్ బిట్రగుంట క్రాంతి, జిల్లా కార్యదర్శి నాగబాబు, మండల అధ్యక్షుడు కన్నారావు, జిల్లా నాయకులు సంతపురి సురేష్, పాశికంటి సంతోష్, గునూరి రమణ, యాకుబ్, మైనుద్దీన్ పాలొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కుంజా ధర్మా

దుమ్ముగూడెం: మండలంలోని పలు గ్రామాల్లో బీజేపీ నియోజకవర్గ అభ్యర్థి కుంజా ధర్మా పర్యటించారు. తమ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల కార్యదర్శి రాజీనామా

చంద్రుగొండ: ఎన్నికలు సమీపిస్తున్న వేళ మండల బీఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది. ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పతల ఏడుకొండలు పార్టీ సభ్యత్వానికి, పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2014 నుంచి తాను పార్టీ కోసం శ్రమించానని, కాని ప్రస్తుతం పార్టీ మండల అధ్యక్షుడు ఒంటెద్దు పోకడల కారణంగా తాను తన అనుచరవర్గం తీవ్రంగా మానసిక వేదన అనుభవించామన్నారు.

పార్టీని ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు వీడుతున్నప్పటికీ పట్టించుకునే వారే లేరన్నారు. ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదన్నారు. తన రాజీనామ లేఖను ఎమ్మెల్యేతోపాటు పార్టీ జిల్లా అధ్యక్షుడికి పంపించానని తెలిపారు. త్వరలోనే మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారు. రాజీనామా చేసిన వారిలో మండల నాయకులు గాదె శివప్రసాద్, మాజీ ఎంపీటీసీ సీహెచ్ లక్ష్మణ్‌రావు, నాయకులు కుంచపు కాశీ, దండుగుల సాంబశివరావు, చల్లా నర్సింహారావు, రాయల నాగమణి, డి.పుల్లారావు, దాసరి లక్ష్మీకాంతంతో పాటు అనేక కుటుంబాలు ఉన్నాయి.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..



ఓట్లు అభ్యర్థిస్తున్న వెంకటముత్యం

చంద్రుగొండ: తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే గిరిజన సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేస్తానని అశ్వారావుపేట నియోజకవర్గ నాయకపోడు సేవాసంఘం తరుపున స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎం.వెంకటముత్యం అన్నారు. బుధవారం ఆయన చంద్రుగొండలో ఎన్నికల ప్రచారం చేసి ఓట్లు అభ్యర్థించారు. నియోజకవర్గంలో నాయకపోడులకు చెందిన 45 వేల ఓట్లు ఉన్నాయన్నారు. సొంత ఖర్చులతో నియోజకవర్గంలో నాలుగు అంబులెన్స్‌లు ఏర్పాటు చేసి పదేళ్లుగా సేవ చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ ప్రచారంలో సీతారాములు, బేతి సోమయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అశోక్‌నగర్‌లో వైద్యశిబిరం



మణుగూరురూరల్: పరీక్షలు చేస్తున్న డాక్టర్ శివకుమార్

మణుగూరురూరల్: మండలంలోని సమితిసింగారం గ్రామపంచాయతీ పరిధి అశోక్‌నగర్‌లో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ ప్రాంతంలో వివిధ రుగ్మతలు, షుగర్, బీపీ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు చేసి నివారణ మందులను పంపిణీ చేశారు. జ్వరంతో బాధపడుతున్న వారి రక్త నమూనాలను సేకరించి పరీక్షించారు. అనంతరం ప్రాంతంలో ఇంటింటిని సందర్శించి పరిసరాలను పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని, నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి లింగ్యా నాయక్, వైద్యసిబ్బంది రాంప్రసాద్, ఉమేష్, సుమ, రవి, లక్ష్మి పాల్గొన్నారు.

గన్నవరంలో..

చర్లరూరల్: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని గన్నవరం కాలనీ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్య పరీక్షలు నిర్వహించిన కొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీధర్ రోగులకు కావలసిన మందులను అందించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ రాంప్రసాద్, ఎంఎల్‌హెచ్‌పీ గీత, ఆశా కార్యకర్త ఇందుమతి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఆలయ వార్షికోత్సవం

అశ్వారావుపేటరూరల్: మండలంలోని అచ్యుతాపురం గ్రామం వద్దగల ముత్యాలమ్మ దేవి ఆలయం ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి పంచామృతాభిషేకాలు, 108 బిందెలతో జలాభిషేకాలు చేశారు. అలాగే మహిళలు సహస్రనామ కుంకుమార్చనలు, కుంకుమ పూజలతోపాటు వివిధ రకాల పూజలు చేశారు. అనంతరం ఆలయం వద్ద అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ఇనుగంటి హరిబాబు, అల్లాడ నరసింహారావు పాల్గొన్నారు.

అమరుల ఆశయాలను సాధించాలి

గుండాల: పీడిత ప్రజల విముక్తి కోసం నూతన ప్రజాస్వామిక విప్లవ విజయవంతానికి పోరాడి అమరులైన నాయకుల ఆశయాలను సాధించాలని న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఆవునూరి మధు, ఎంపీపీ ముక్తి సత్యం పిలుపునిచ్చారు. అమరవీరుల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో బాటన్న స్తూపం, రోళ్లగడ్డ వద్ద లింగన్న స్తూపం, కాచనపల్లి అమరవీరుల స్తూపం వద్ద జెండా ఎగురవేసి, అమరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మార్క్సిజం, లెనినిజం మావో ఆలోచనా విధానం వెలుగులో నూతన ప్రజాస్వామిక విప్లవ మార్గాన పీడిత ప్రజల పక్షాన ఎందరో నాయకులు పోరాడి అమరులయ్యారన్నారు. అమరవీరుల ఆశయాలను సాధించాలని, వారి త్యాగాలను స్మరిస్తూ గ్రామగ్రామానా వర్ధంతి సభలను ఘనంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పెంటన్న, మంగన్న, అర్రెం నరేష్, పర్శిక రవి,యాసారపు వెంకన్న, మానాల ఉపేందర్, లాలు గడ్డం లాలయ్య, పూనెం రంగన్న, ఈసం కృష్ణ, కిషన్, మల్యాల మల్లేష్, ఊకె బాబు, బచ్చల సారన్న, ఎనగంటి లాజర్, ఎనగంటి చిరంజీవి, అటికం శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ములకలపల్లి: అమరవీరుల ఆశయాలను సాధించాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా మండల కమిటీ సభ్యుడు ఓరుగంటి శ్రీను పిలుపునిచ్చారు. మండలపరిధిలోని రంగాపురం గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన అమరవీరుల సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. ఈనెల 9వ తేదీ వరకూ నిర్వహించనున్న సంస్మరణ సభలను విజయవంతం చేయాలని పిలుపునిచారు. భూక్యా భాస్కర్, గడ్డం చిన్నరాజు, కోరం రాంబాబు, మందా రామకృష్ణ, తాటి రాజా, కల్లూరి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

బూర్గంపాడు: భూమి కోసం, భుక్తి కోసం పోరాడి అమరులైన విప్లవ వీరుల ఆశయాలను కొనసాగించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు ముత్యాల సత్యనారాయణ, వైఎస్‌రెడ్డి అన్నారు. బుధవారం ఇరవెండి గ్రామంలో జరిగిన అమరవీరుల సంతాపసభలో వారు మాట్లాడారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న విప్లవకారుల్ని చిత్రహింసలకు గురిచేసి ప్రాణాలు తీసున్న పాలక పక్షాలకు ఎన్నికలలో బుద్ధిచెప్పాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు బర్ల రామకృష్ణ,ముత్యాల సత్యనారాయణ, గజ్జల అలివేలు, కొమ్ము చిన్నమ్మాయి, అనంతలక్ష్మి, కొంపటి భద్రమ్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



గుండాల: కాచనపల్లి స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న ఎన్డీ నాయకులు

అశ్వాపురం: భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడి అమరులైన అమరవీరుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసి జిల్లా నాయకురాలు పెదగోని ఆదిలక్ష్మి అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రంలో బత్తుల వెంకన్న, సూర్యనారాయణ, బిజ్జా వెంకన్నల స్థూపం వద్ద బుధవారం వారికి నివాళులర్పించి సంతాప సూచికంగా జెండా ఆవిష్కరించారు. వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ నాయకురాలు సున్నం భూలక్ష్మి, పీఓడబ్ల్యూ భద్రాచలం డివిజన్ అధ్యక్షురాలు కొడెం రాధ, కనకాల ధనలక్ష్మి, సంధ్య, కమల, లక్ష్మి, సుజాత, సూర్యకాంతం పాల్గొన్నారు.